క్లుప్తంగా

ఘనంగా ఉరుసు మహోత్సవం



దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

నందలూరు : మత సామరస్యానికి ప్రతీక గంజ షావలీ ఉరుసు అని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నందలూరు గ్రామ పంచాయతీలోనే పేటగడ్డపై వెలసిన గంజ షావలీ దర్గాకు ఆయన హాజరై పూల ఛాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో దర్గా పీఠాధిపతి గురువులయ్య, మైనుద్దీన్‌లు ఎమ్మెల్యే ఆకేపాటి స్వాగతం పలికి పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో గొబ్బిళ్ల త్రినాథ్, ఎంపీటీసీ సుభాన్ బాషా, ఉప సర్పంచ్ ఇబ్బు, గుండు మల్లికార్జున రెడ్డి, మోడపోతుల సుధాకర్, మునాఫ్, అబ్దుల్లా, మాహబూబ్ బాషా, జాహిద్, పనతల గంగయ్య, ఆటో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాజంపేట టౌన్ : పట్టణంలోని సరస్వతీపురానికి చెందిన నూర్‌బాషా సంఘం జిల్లా నాయకుడు నడిగడ్డ ఇమామ్ సతీమణి షాజహాన్ అలియాస్ షాజీ మూడు రోజుల క్రితం బైక్‌పై వెళుతూ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందింది. దీంతో ఆదివారం ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఇమామ్ స్వగృహంలో ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించి షాజీ మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డిమాసి రమేష్‌నాయుడు, జీవీ సుబ్బరాజు, దండు గోపి, ఈనాడు శ్రీను, జాహీద్ అలీ, మునాఫ్, రమణ, మల్లి, మౌలా పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ అందజేత

చిన్నమండెం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు మండిపల్లి రఘురామిరెడ్డి, మండిపల్లి కవి తమ్ముల కుమారుడు మండిపల్లి హిమకర్‌రెడ్డి రూ.80 వేల విలువ చేసే బాడీ ఫ్రీజర్ బాక్స్ అందజేసినట్లు చైర్మన్ జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన హిమకర్‌రెడ్డి మానవత సంస్థకు సహకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు.

నేడు, రేపు విద్యుత్ అంతరాయం

రాజంపేట రూరల్ : రాజంపేట, నందలూరు మండలాల పరిధిలో సోమవారం, మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ డీఈఈ ఎం.సురేంద్రనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కడపలోని 220 కేవీ సబ్ స్టేషన్‌లో బ్రేకర్ చేంజ్ చేస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాను రైల్వేకోడూరు 220 కేవీ సబ్‌స్టేషన్‌లోకి మార్చుకుంటున్నట్లు తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, ఇంతియాజ్ తదితరులు

చిట్వేలి : చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. 62 మంది దాతలు రక్తదానం చేశారు. రైల్వేకోడూరు మాజీ సర్పంచ్, ప్రముఖ డాక్టర్ చంద్రశేఖర్, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహ, వీరాంజనేయరాజు, ఎంపీటీసీ నాగార్జున, మాజీ ఎంపీటీసీ శివశంకర్ రాజు, మాదాసు నరసింహులు శిబిరంలో పాల్గొని దాతలను అభినందించారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

రైల్వేకోడూరు అర్బన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా పాలన సాగిస్తోందని, వారి నుంచి దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి పౌరుడు పోరాడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్ చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సమాజానికి కొంతైనా తిరిగివ్వాలి

రాయచోటి టౌన్ : మనం సంపాదించిన మొత్తంలో కొంతైనా సమాజానికి తిరిగి ఇవ్వాలనేది మానవత సేవా సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి ఆలోచనని ఆ సంస్థ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాషా అన్నారు. ఆదివారం నెలవారీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబోయే నెలలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చించారు. అలాగే మానవత సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందించిన సంబేపల్లె నల్లగంగమ్మ ఆలయ ట్రస్టు చైర్మన్ మునగ మురళీ స్వామి, ట్రాన్స్ వరల్డ్ మేనేజర్ నాగార్జున రెడ్డిలను సన్మానించారు.

భిన్నత్వంలో ఏకత్వమే భారతజాతి గొప్పతనం



రాజంపేట టౌన్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి



రాజంపేట : జెండాకు గౌరవ వందనం చేస్తున్న అటవీ శాఖ సిబ్బంది



రాయచోటి అర్బన్: వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం వద్ద..



రాజంపేట: సబ్‌కలెక్టరేట్‌లో జాతీయజెండాను ఎగురవేస్తున్న సబ్‌కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి



రాజంపేట: జిల్లా అటవీశాఖ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న జిల్లా అటవీశాఖాధికారి జగన్నాథ్‌సింగ్

- దేశ సంస్కృతి, సంప్రదాయలను కాపాడటం అందరి బాధ్యత
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి, నాయకులు, అధికారులు

రాజంపేట టౌన్ : దేశంలో అనేక కులాలు, మతాలు, ఆచార వ్యవహారాలు ఉన్నా భిన్నత్వంలో ఏకత్వమే భారతజాతి గొప్పతనమని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన విలేకరలతో మాట్లాడారు. భారతీయులంతా భరత మాత ముద్దుబిడ్డలని తెలిపారు. దేశ సంపదను, సంస్కృతి, సంప్రదాయాలను, గౌరవాన్ని కాపడటం ప్రతి భారతీయుడు బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.ఈశ్వరయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జెనుగు కృష్ణారాయుడు, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్, వివిధ విభాగాల కన్వీనర్లు గడికోట సుబ్బారెడ్డి, పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, మిర్యాల సురేఖ, వరదరాజు, జీవీ సుబ్బరాజు, దాసరి పెంచలయ్య, మలిశెట్టి శ్రీనివాసులుగౌడ్, గోవిందు బాలకృష్ణ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరవలేనివి

రాయచోటి అర్బన్ : దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాయచోటి మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన మున్సిపల్ కౌన్సిలర్లతో కలసి పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ వాసుబాబుతో కలసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలంటూ కోరారు. వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణతోనే దేశ భవిషత్తు ఉంటుందన్నారు. ఏ దేశానికైనా, సమాజానికైనా రాజ్యాంగమే వారికి జీవధాతువు లాంటిదన్నారు. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభ చూపిన ఉద్యోగులు, కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో..

పట్టణంలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్‌చైర్మన్ ఫయాజుర్‌రహిమాన్, కౌన్సిలర్లు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారిబాటలో నడుస్తామంటూ ప్రతినబూనారు. అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు.

జిల్లా అటవీశాఖ కార్యాలయంలో..

రాజంపేట : జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అటవీ అధికారులు తరలివచ్చారు. మువ్వన్నెల జెండాను జిల్లా అటవీ అధికారి జగన్నాథ్‌సింగ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ పురోగతి గురించి ఆయన వివరించారు. అటవీ సంరక్షణకు కలసికట్టుగా కృషిచేయాలని కోరారు.

సబ్‌కలెక్టరేట్‌లో..

రాజంపేట డివిజన్ పరిధిలో ఆదివారం గణతంత్ర వేడుకలు వాడవాడలా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని సబ్ కలెక్టరేట్‌లో సబ్‌కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈమెతోపాటు ఏఎస్పీ మనోజ్‌రామ్‌నాథ్ హెగ్డేతోపాటు ఇతర డివిజన్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పలుశాఖలో అత్యున్నత సేవలందించిన ఉద్యోగులు, అధికారులను సబ్‌కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు.



రామాపురం: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మండలాధికారులు



చిన్నమండెం: మోడల్ స్కూల్‌లో రిపబ్లిక్ డే వేడుకలు



బెటాలియన్‌లో జెండాకు వందనం చేస్తున్న ఇన్‌చార్జి కమాండెంటు



వీరబల్లి: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ



సుండుపల్లె: మండల పరిషత్ కార్యాలయం వద్ద..



రైల్వేకోడూరు అర్బన్: జాతీయ పతాకం ఎగురవేస్తున్న ధ్వజారెడ్డి



పుల్లంపేట: జెండా వందనం చేస్తున్న ముద్దా బాబుల్ రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్ : వాడవాడలా దేశ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల వద్ద ఆదివారం మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. రాజ్యాంగం విశిష్టతపై నాయకులు, అధికారులు, టీచర్లు ప్రసంగించారు. విభిన్న కులాలు, మతాలు, భాషా వైవిధ్యం ఉన్నా దేశం యావత్తును ఒక్కటి చేసింది రాజ్యాంగమేనన్నారు. రాజ్యాంగం వచ్చాక ప్రతి పౌరుడు సగర్వంగా జీవించే హక్కును పొందారన్నారు. రాజ్యాంగాన్ని రచించడంలో డా.బీఆర్ అంబేడ్కర్ చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ప్రతి పౌరుడికి అమలయ్యేలాగా చూడాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉందన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



లక్కిరెడ్డిపల్లె : గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, అధికారులు



సంబేపల్లె: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు



సంబేపల్లె: పెద్దజంగంపల్లె ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక వేషధారణలో విద్యార్థులు



రాయచోటి టౌన్: జెండా వందనం చేస్తున్న కళాశాల సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు



నందలూరు: గణతంత్ర వేడుకల్లో విద్యార్థులతో కలసి పాల్గొన్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి



రైల్వేకోడూరు అర్బన్: 500 అడుగుల త్రివర్ణపతాకంతో విద్యార్థుల ర్యాలీ



ఓబులవారిపల్లె: జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రభుత్వవిప్ అరవ శ్రీధర్, అధికారులు, నాయకులు



పెనగలూరు: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ విజయారావు, జెడ్పీటీసీ సుబ్బరాయుడు తదితరులు

కార్మికుల సమస్యలపై నిర్మాణాత్మక పోరాటం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ

రాజంపేట రూరల్ : ఏఐటీయూసీ నియోజకవర్గ 8వ మహాసభను ఆదివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.రాధాకృష్ణ, కార్యదర్శి గంగాధర్‌తోపాటు భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై తీర్మానాలను ఆమోదించారు. అనంతరం కార్మికుల సమస్యలపై నిరంతరం నిర్మాణాత్మకమైన ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇదే సమయంలో నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాలి చంద్ర, కార్యదర్శిగా ఇ.సికిందర్, గౌరవ అధ్యక్షులుగా కె.వెంకటయ్య, కోశాధికారిగా సురేష్, ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు, పి.సుబ్రమణ్యం, జమాల్ మహమ్మద్ హుస్సేన్, సాయి సహాయ కార్యదర్శులుగా రమణ, నరసింహులు, జి.రమణ, నాగేంద్ర, మౌలాతోపాటు కార్యవర్గ సభ్యులుగా దస్తగిరి, కోటి, ప్రసాద్, విజయ్, రవి, రాఘవేంద్ర, రెడ్డమ్మ, వెంకటసుబ్బమ్మ, సురేష్, నూరి, కోదండం, రమేష్, వెంగప్ప, అంజయ్య, వెంకటయ్య, అబ్దుల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నల్లచట్టాలను వెంటనే రద్దుచేయాలి



నిరసన ప్రదర్శన చేస్తున్న ప్రజా సంఘాల నేతలు

రాయచోటి అర్బన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన రైతాంగ వ్యతిరేక నల్లచట్టాలు, కార్మిక లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వంగిమళ్ల రంగారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక, రైతుసంఘాల పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ చిత్రపటం వద్ద ఆదివారం రైతు, కార్మిక సంఘాల నేతలు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నల్లచట్టాలను రద్దుచేస్తామని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకపోవడం దారుణమన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దుచేయకుండా కార్మికులను బానిసలుగా మార్చడం తగదన్నారు. సంపదను సృష్టించే రైతులు, కార్మికులను తీవ్రంగా నష్టపరిచేలా పరిపాలన చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనుధర్మాన్ని తిరిగి అమలులోకి తీసుకువచ్చే యత్నాలను కేంద్రంలోని బీజేపీ పాలకులు విరమించుకోవాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, అరుణ, నేతలు చెన్నయ్య, మాధవయ్య, ఏఐటీయూసీ శ్రీనివాసులు, రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలక్రిష్ణారెడ్డి, హరినాథ నాయుడు, కేవీఎస్ నాయుడుతోపాటు పలువురు రైతు, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన దళితుల భూములను పరిరక్షిస్తాం



ఖాదర్‌వలీని సన్మానిస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నేతలు, కార్యకర్తలు

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో కబ్జాకు గురైన దళితుల భూములను పరిరక్షిస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వలీ అన్నారు. ఖాదర్‌వలీ గౌరవ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తమ కార్యాలయంలో ఆత్మీయ సన్మానసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖాదర్‌వలీ మాట్లాడుతూ మాదిగలను విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ముందు ఉంచడమే లక్ష్యంగా ఏపీ ఎమ్మార్పీఎస్ పని చేస్తుందన్నారు. మాదిగలు అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యార్జనే ప్రధాన ఆయుధమన్నారు. అట్టడుగు స్థాయిలో ఉన్న అణగారిన వర్గాలకు చెందిన మాదిగ, ఇతర ఉపకులాల అభివృద్ధికి, సంక్షేమానికి తనవంతు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లె శేఖర్, జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, జిల్లా యూత్ అధ్యక్షుడు అశోక్ కుమార్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.


ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు



ప్రశంసాపత్రం అందుకుంటున్న రైల్వేకోడూరు అర్బన్ సీఐ కె.హేమసుందర్‌రావు

ప్రజలకు అందించే సేవలలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సూచించారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన అధికారులు, పోలీసులు, సిబ్బందికి గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందించి గౌరవించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింతగా సేవ చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలియజేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



శంకరయ్య హెడ్ కానిస్టేబుల్ | సత్యరాజేంద్ర కానిస్టేబుల్ | బాలాజి కానిస్టేబుల్ | మహేష్ ఎస్ఐ | శ్రీనివాస్ బ్యాంక్ మేనేజర్ | పద్మావతి ఆశ వర్కర్ | నాగార్జున ఎంపీడీఓ



శారద వెల్ఫేర్ అసిస్టెంట్ | ఉమ్మే సల్మాన్ | బుక్కే నాగేంద్ర నాయక్ జలవనరులశాఖ ఏఈ | రవీంద్ర నాయక్ ఎంఈఓ-2 | ఈశ్వర్ కానిస్టేబుల్ | సురేంద్రారెడ్డి | సీఐ కొండారెడ్డి

విద్యాసామగ్రి పంపిణీ

చిట్వేలి : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం చిట్వేలి హెచ్‌డబ్ల్యూ ఎంపీపీ పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేలిశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మానవత సభ్యులు జానీ (బుక్ స్టోర్) మనుమరాలి గుర్తుగా విద్యార్థులకు విద్యాసామగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాలు, రామాంజుల నాయుడు, ఉప సర్పంచ్ రెడ్డయ్య, నాగార్జున నాయుడు, మానవత బాధ్యులు మునిరావు, సాయిరాం, గౌరవ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో ఆర్ఎస్ఎస్ కవాతు



కవాతు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ బృందం

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వెలసిన ఏకశిలా నగర్‌లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం కార్యనిర్వహక వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట గ్రామ పురవీధులలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘ సేవకులు, బంధుమిత్రులతో వందేమాతరం, జై శ్రీరామ్, భారత్ మాతాజీ జై అంటూ నినాదాలు చేస్తూ కవాతులో పాల్గొన్నారు.


రాష్ట్ర, జిల్లాస్థాయి పరేడ్‌లో విద్యార్థులు ప్రతిభ



జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న నూలివీడు విద్యార్థులు

గాలివీడు : రాష్ట్ర, జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవం వేడుకల్లో నూలివీడు హైస్కూల్ విద్యార్థులు పాల్గొని పరేడ్‌లో మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఆదివారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నూలివీడు హైస్కూల్ విద్యార్థులు పరేడ్‌లో అత్యంత ప్రతిభ కనబరచి గవర్నర్, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో గైడ్స్ వైష్ణవి, గీతా మాధురి స్కౌట్స్ నరసింహ, గణేష్ ప్రతిభ కనబరచారు. అలాగే జిల్లాస్థాయిలో గైడ్స్ లత, పల్లవి, శైలజ, షిరీంతాజ్, అర్చన, స్రవంతి, లక్ష్మి స్కౌట్స్ మహమ్మద్ రఫీ, భరత్, యాదగిరి ఆచారి, చిన్న కుళ్లాయప్పలు పాల్గొని ప్రతిభ కనబరిచారు. అలానే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి



మెమెంటోలు అందుకున్న విద్యార్థులతో సురేఖ

రాజంపేట : పట్టణంలోని మన్నూరు హైస్కూల్‌లో క్రమశిణ కలిగిన ముగ్గురు విద్యార్థినులకు ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మహిళా కన్వీనర్ మిర్యాల సురేఖ నగదు ప్రోత్సాహకాన్ని, మెమెంటోను అందజేశారు. నగదు ప్రోత్సాహం అందుకున్న వారిలో గీతిక, ఎస్.సుమియా, లక్ష్మీకర్‌లు ఉన్నారు. ఒక్కో విద్యార్థికి ఆమె రూ.వెయ్యి సొంత నగదును అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రమీళ, పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.